మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## 13న డ్రోన్ ప్రదర్శన.. తగిన ఏర్పాట్లు చేయండి..!

**జిల్లా స్థాయిలో ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 08 ప్రభాతవార్త :** గత నెల 28న మహబూబ్‌నగర్‌లోని మిని ట్యాంక్‌బండ్‌పై పెద్ద ఎత్తున డ్రోన్ ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, అయితే వర్షం కారణంగా వాతావరణం సహకరించకపోవడం వల్ల డ్రోన్ ప్రదర్శన వాయిదా వేయడం జరిగిందని, ఇప్పుడు వర్షాలు తగ్గి వాతావరణం అనుకూలంగా ఉన్నందున ఈనెల 13న సాయంత్రం 7 గంలకు యధావిధిగా ట్యాంక్ బండ్‌పై డ్రోన్ ప్రదర్శనను నిర్వ హించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ డ్రోన్ ప్రద్శన విద్యార్థులలో, చిన్నారులలో వినోదంతో పాటు, విజ్ఞానాన్ని కలిగిస్తుందని, అంతేకాక నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ రంగాలలో డ్రోన్‌ల వినియోగం తదితర విషయాల పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో 400 డ్రోన్‌తో డ్రోన్ ప్రదర్శన నిర్వహించగా, మహబూబ్‌నగర్‌లో 450 డ్రోన్‌లతో ప్రదర్శన నిర్వహిస్తున్నామని, జిల్లా స్థాయిలో ఇది అతిపెద్ద డ్రోన్ ప్రదర్శన అని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాఠశాలల, కళాశాల విద్యార్థులతో పాటు, ప్రజలు చుట్టు పక్కల గ్రామాలప్రజలు, ఉమ్మడి జిల్లా ప్రజలు పెద్దఎత్తున మినిట్యాంక్ బండ్‌కు తరలివచ్చి 13న నిర్వహించే డ్రోన్ ప్రదర్శనను తిలకించాలని మంత్రి కోరారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## రైల్వే లైన్ సర్వే కోసం రూ.7.40కోట్ల నిధులు..

**కల్వకుర్తి, ఆగస్టు 08 ప్రభాతవార్త:** గద్వాల్ టూ సూర్యపేట వరకు 269 కిలోమీటర్ల రైల్వే లైన్ కోసం రూ.7.40కోట్ల మంజూరు చేసిన పీఎం ప్రధానికి, భారత రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి, కేంద్ర పర్యాటక శాఖ మాత్యులు కిషన రెడ్డిలకు కల్వకుర్తి ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీజేపీ పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ అన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మండలంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేకంగా మూడు జాతీయ రహదారులు మరియు రైల్వే పనులకు నిధుల మంజూరు కోసం కృషి చేసిన జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, డీకే అరుణమ్మ, ఏల్లేని సుధాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాఘవేందర్‌గౌడ్, రవిగౌడ్, బాలీదేవ్, నరేష్‌గౌడ్, పర్వతాలు, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే..

**కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల,ఆగస్టు 08 ప్రభాతవార్త :** రానున్న నాలుగు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని అందుకు కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు సిద్ధంగా ఉండాలని కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ సంపత్‌కుమార్ కార్యకర్తలను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని ఆ ప్రభుత్వంలో అన్నివర్గాలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తుందని అందుకు కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు సిద్దంగా ఉండాలని సూచించారు. కెసిఆర్ ప్రభుత్వం 9 ఏళ్లుగా మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి ప్రజలను, యువతను మోసం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు, రైతులకు, యువతకు, మహిళలకు అండగా ఉంటుందని రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, అందరికి నెలకు 4వేల పింఛన్లు, రైతుబంధు, 15వేల. కౌలు రైతులకు కూడా రూ. 15 వేలు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్లు, యువతకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పన వంటి పథకాలు ప్రజలకు అందిస్తామన్నారు. పార్టీలు మారే నాయకులు ప్రజల కోసమా వారి స్వార్థ రాజకీయాల కోసమా అలాంటి రాజకీయ నాయకులను ప్రజలు నమ్మవద్దన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన యువత కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షావలి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దేవేంద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగ శిరోమణి, వడ్డేపల్లి మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుజాత, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, మెడికల్ మద్దిలేటి, వెంకటేష్, జగన్నాథం, ఎంపిటిసి రాముడు, రుక్మానందరెడ్డి, అలంపూర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు జైపాల్‌రెడ్డి, రాజకుమార్, వెంకటేష్ యాదవ్, భాస్కర్, శేఖర్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిరుపేదలకు వరం..

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**64 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత**

**లింగాల,ఆగస్టు 08 ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు నిరుపేద ప్రజలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు లబ్దిదారులకు మండల కేంద్రంలోని 64 మందికి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ 100116 అందించి ఆకుటుంబానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచులు కళ్యాణం ఏ ఒక్క కుటుంబంలో ఆర్థిక భారం కాకుండా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ముఖ్య ఉద్దేశం తో కళ్యాణలక్ష్మి ద్వారా ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసి ఒక మేనమామగా కెసిఆర్ నిలిచారని అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంతురెడ్డి, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నాగరవిశంకర్, మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధీర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు రానోజీ, జిల్లా అధ్యక్షులు కెటి తిరుపతయ్య, కాశీనాథం, మల్లేష్, తహసిల్దార్ మునీరుద్దిన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గువ్వల

## బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే..

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 08 ప్రభాతవార్త :** గద్వాల పట్టణం పాత హౌసింగ్‌బోర్డు కాలనీ కృష్ణానదికి వెళ్లే దారిలో జూరాల కుడి కాల్వపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం పనులు నాణ్యతగా చేపట్టాలని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ వాసు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ, వంశీ, హరీష్ పాల్గొన్నారు.



బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే






జలకళతో ఏదులాపూర్ చెక్‌డ్యాం

**నీటిని ఒడిసి పడితే భూగర్భ జలాలు మెండు..**

**ఊకచెట్టు వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణం**

**పెరిగిన భూగర్భ జలాలతో రైతన్న సంతోషం**

**చిన్నచింతకుంట మండలంలో జలకళ**

**చిన్నచింతకుంట,ఆగస్టు 08 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట మండలంలోని ప్రధాన ఊకచెట్టు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలు జలకళతో రిజర్వాయర్‌లను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు చెక్‌డ్యాంలు నిండు కుండలా మారాయి. చెక్‌డ్యాంల చుట్టు రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. కోయిల్‌సాగర్ దిగువ గల ప్రధాన ఊకచెట్టువాగు మండల ప్రజలకు ఓ జీవనాధారంగా మారింది. ఈ ఊకచెట్టు వాగు దాదాపు బండర్‌పల్లి నుంచి అల్లిపూర్ వరకు దాదాపు 20 కి.మీ. పైగా విస్తరించి ఉంది. గతంలో వాగుకు కోయిల్‌సాగర్ నుండి దిగువకు వచ్చే వరద నీరు కిందికి వెళ్లి రామన్‌పాదులో కలిసేవి. దాంతో వాగులో ఆశించిన స్థాయిలో నీరు నిలిచేది కాదు. తద్వారా సాగు, తాగునీటి కష్టాలు వచ్చేవి. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడికక్కడ వరద నీటిని ఒడిసిపట్టేందుకు చెక్ డ్యాం నిర్మాణానికి పూనుకుంది. ఊకచెట్టు వాగులో పెద్ద ఎత్తున చెక్‌డ్యాం నిర్మాణాలు జరిగాయి. బండర్‌పల్లి, లాల్‌కోట, పల్లమర్రి, ముచ్చింతల, ఎద్దు లాపూర్, చిన్నచింతకుంట, కురుమూర్తి, అల్లిపూర్ గ్రామాల శివారు ప్రాంతాల్లో చెక్‌డ్యాం నిర్మాణాలు చేపట్టడంతో ఇటీవల కురిసిన వర్షాలకు చెక్‌డ్యాంలు జలకళతో తొణికిసలాడతున్నాయి. మరికొన్ని చెక్‌డ్యాంలు అలుగు పారుతున్నాయి.

**పెరిగిన భూగర్భ జలాలు..**

ఊకచెట్టు వాగులో నిర్మించిన చెక్‌డ్యాం వల్ల శివారు గ్రామాలలోని వ్యవసాయ బోర్లలో నీటిమట్టం పెరిగింది. వ్యవసాయ బోర్లలో నీరు పుష్కలంగా రావడంతో రైతన్న సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెక్ డ్యాములలో నీరు నిలిచి ఉండడంతో సుమారు మూడు కిలోమీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికే కాకుండా త్రాగునీటి కష్టాలు కూడా తొలగుతాయని వాగు పరిసర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే కృషితోనే...**

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషితోనే ఊకచెట్టు వాగులో చెక్‌డ్యాం నిర్మాణాలు చేపట్టడం జరిగింది. వాగులో చెక్‌డ్యాం నిర్మాణాల వల్ల భూగర్భ జలాలు పెరిగి నీటి కష్టాలు తొలగాయి. కెసిఆర్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వం అని వృధాగా పోతున్న నీటికి అడ్డుకట్ట వేసి సాగు,తాగునీరు కష్టాలు తొలగించేందుకు చెక్‌డ్యాం నిర్మాణాలు చేపట్టారు. ఊకచెట్టువాగు, పెద్ద వాగులో సుమారు 21వరకు చెక్‌డ్యాలను నిర్మించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెక్‌డ్యాంలు జలకళతో కళకళలాడుతున్నాయి. నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఆలతోనే సాధ్యం, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలందరు అండగా నిలవాలి.



**-ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి**

## కులవృత్తులకు సర్కారు సాయం..!

**ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎవరు చేయలేదు ఇంతటి సాయం**

**కలెక్టర్ జి. రవినాయక్‌తో కలిసి 300ల మంది బిసి కులవృత్తులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 08 ప్రభాతవార్త :** కులవృత్తులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎవరు చేయని సాయం మొట్ట మొదటిసారిగా సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో రూ.లక్ష ఆర్థికసాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కులవృత్తుల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 300ల మంది లబ్దిదారులకు కలెక్టర్ రవినాయక్‌తో కలిసి రూ. లక్ష ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బిసి కులవృత్తులను పట్టించుకోలేదన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా లబ్దిదారుని పేరుపై లక్ష రూపాయలు అందజేస్తున్నామని, బిసి కులవృత్తిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. బిసి కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పంపిణీ నిరంతరం ప్రక్రియని ప్రతినెల 300ల మందికి సాయమందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే క్రిస్టియన్, మైనార్టీ వర్గాలకు కూడా ఆర్థిక సాయం పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి కెసిఆర్ ఆలోచిస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్ర సంపదను పెంచి పేదలకు పంచుతున్నారని చెప్పారు. రైతులకు రుణమాఫీ కూడా చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినవారు గ్రామాల్లో చర్చ జరపాలని, పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన కార్పోరేషన్ ఛైర్మన్ వాల్యానాయక్, జడ్పీ వైస్‌ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి రవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి అభిమన్యురెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ఘనంగా మత్స్యకారుల అభినందన సభ..!

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పిషరీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పిట్టల రవిందర్**

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 08 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో మత్స్యకార్మిక సంఘం అభినందన సభను స్థానిక కార్మిక సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముక్య అతిథులుగా రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పిట్టల రవిందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 129 గ్రామాల మత్స్య కార్మిక సంఘం తోడ్పాటు అందించాలని కొన్న చెరువులు అన్యాక్రాంతమయ్యాయని ఆ చెరువులు దొరలు, రెడ్ల చేతులలో ఉన్నాయని వాటిని ఆయా గ్రామాలలో ఉండే మత్స్య కార్మికులకు అందే విధంగా చూడాలని వారు ఫిషరీస్ ఛైర్మన్‌కు వివరించారు. అనంతరం జిల్లా మత్స్య కార్మిక అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎరువులు సర్వే చేయించాలని ముదిరాజ్‌లకందరికి సభ్యత్వం అందే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర పిషరీస్ ఛైర్మన్ రవిందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా వెనుకబడిన జిల్లా నారాయణపేట జిల్లా అని చాలామంది అనేవారని కాని నేడు ఈ అభినందన సభకు వచ్చి మీ మాటలు విన్న తర్వాత వెనుకబడింది రాజకీయంగానే తప్ప తెలివిపరంగా కాదని అన్నారు. చెరువులలో ప్రతి గ్రామంలో ప్రతి ముదిరాజ్‌బిడ్డ సభ్యత్వం తీసుకుని చేపల పంపెకంపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాకుంటే ముందు దాదాపు రెండున్నర లక్షల మంది మత్స్య కార్మిక సంఘంలో సభ్యత్వాలు ఉండేవని, ఈ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు లక్షల పైచిలుకు సభ్యత్వాలు దాటాయని దీనికి నిదర్శనం ప్రభుత్వం మత్స్య కార్మికులపై చూపిస్తున్న ప్రేమ ఎంతనో అర్థం చేసుకోవాలని మరీ ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సంఘ రక్షణ సంఘం ఏర్పాటు సంఘం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రతివీ కూడా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నారాయణపేట ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, జడ్పీటిసి అంజలి రాములు, కాకర్ల భీమయ్య, వత్తుగుండ్ల మాజీ సర్పంచ్ మేకలి హనుమంతు, డైరెక్టర్లు నరసింహులునాయుడు, కృష్ణయ్య, ఆంజనేయులు, వెంకటేష్, వెంకట్‌రాములు, విజయ్‌కుమార్, చిన్న రాములు, ఆనంద్‌కుమార్, వివిధ మండలాల ముదిరాజ్ సంఘం నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.




రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పిట్టల రవిందర్‌ను సన్మానిస్తున్న దృశ్యం



హాజరైన ముదిరాజ్ నాయకులు

## బిజెపి జెండా ఆవిష్కరించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ..

**వార్డు ప్రజలకు ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ సంక్షేమ పథకాల వివరణ**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 08 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలో 9వ వార్డులో వార్డులో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొన్నారు. కేంద్రం నిధులు తమవిగా చెప్పుకుంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, గర్భిణీల కోసం రూ.6వేలు అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 6 వేలు జోడించి మొత్తంగా రూ.12 వేలు తామే పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని ధ్వజమెత్తారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతితోనే దేశం పురోగతి చెందుతుందని భావించిన ప్రధాని మోదీ వారి ఎదుగుదల కోసం అనేక పథకాలకు రూపకల్పన చేశారని అన్నారు.10కోట్ల మంది పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించేం దుకు శ్రీకారం చుట్టి, మూడొంతులకు పైగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కట్టెల పొయ్యిలపై వండుతూ, పేదింటి మహిళలు పడుతున్న బాధలు ప్రత్యక్షంగా గమనించిన ప్రధాని మోదీ, ఉచిత గ్యాస్ కనెక్షన్ల మంజూరికి అంకురా ర్పణ చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, బిజెపి పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, బిజెపి సీనియర్ నాయకులు రామలింగేశ్వర్ కామ్లే, మేడం రామకృష్ణ, కౌన్సిలర్ కబీర్‌దాస్, అనిత తదితరులు ఉన్నారు.



బిజెపి జెండాను ఆవిష్కరిస్తున్న డికె అరుణ



వృద్ధురాలితో మాట్లాడుతున్న డికె అరుణ

## గృహలక్ష్మిని సద్వినియోగం చేసుకోండి..!!

**అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి.. భూత్పూర్ ఎంపిపి ఛైర్మన్ కదిరె..**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి

**భూత్పూర్,ఆగస్టు 08 ప్రభాతవార్త :** ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేద మహిళల కోసం ప్రవేశ పెట్టిన రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందించే గృహలక్ష్మి పథకాన్ని అర్హులైన మహిళలు స ద్వినియోగం చేసుకో వాలని భూత్పూర్ మం డల పరిషత్ ఛైర్మన్ క దిరె శేఖర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవార తన చాంబర్‌లో ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎంపిపి కదిరె మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్ ఇళ్లు నిర్మించి ఇస్తోందని, ఇంటి స్థలముడి ఇల్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేని మహిళలకు గృహలక్ష్మి పథకం పేరుతో రూ. 3 లక్షల ఉచిత ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. అర్హులైన మహిళలు సంబంధిత డాక్యుమెంట్లతో రేపటిలోగా సంబంధిత తహసిల్దార్, ఎంపిపి,మున్సిపల్ కార్యా లయాల్లో సమర్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా మత్స్య సహకార సం ఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నోటరీ డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్..!!

**భూత్పూర్,ఆగస్టు 08 ప్రభాతవార్త :** సాదాగా నోటరీ ద్వారా కొనుగోలు చేసుకున్న ఇండ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 26.7.2023వతేదీన జిఓ జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కేవలం నోటరీ ద్వారా కొనుగోలు చేసినవారు సంబంధిత డాక్యుమెంట్లతో తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన దరఖాస్తుదారులు నోట్‌రైజ్డ్ డాక్యుమెంట్, లింక్డ్ డాక్యుమెంట్, టాక్సీ, పేమెంట్ రసీదు, కరెంటు బిల్, నల్లటాక్స్, ఆధార్ జిరాక్స్ ఇతర సంబంధిత డాక్యుమెంట్లతో దగ్గరలోని మీ సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. ఇండ్ల స్థలాలను నోటరీ ద్వారా కొనుగోలు చేసుకున్న వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎస్సై ఉద్యోగం పొందిన గిరిజన యువకుడికి ఘన సన్మానం

**భూత్పూర్, ఆగస్టు 08 ప్రభాతవార్త :** తెలంగాణ పోలీస్‌శాఖ నిర్వహించిన పోలీస్ ఎస్సై ఉద్యోగ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎస్సై ఉద్యోగం పొందిన గిరిజన యువకుడిని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి.మురళీధర్‌గౌడ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు గేగ్యతండాకు చెందిన రాములు నాయక్ పోలీస్ ఎస్సై పరీక్షలు రాసి ర్యాంక్ సాధించి ఎస్సై ఉద్యోగాన్ని



తొలి అటెంప్ట్‌లో సాధించగలిగాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నేత టి. మురళీధర్‌గౌడ్, రాములునాయక్‌ను అభినందించేందుకు గేగ్యతండాకు స్వయంగా వెళ్లి యువక ఎస్సై రాములు నాయక్‌ను కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. మురళీధర్ గౌడ్ వెంట బిఆర్ఎస్ యువజన నాయకుడు గడ్డం ప్రేమ్‌కుమార్, శ్రీను తదితరులు ఉన్నారు.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు స్వీకరించిన ఎంపిడిఓ



గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపిడిఓ

**మూసాపేట,ఆగస్టు 08 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు స్వీకరించిన ఎంపిడిఓ స్వరూప, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహ లక్ష్మి పథకానికి మంగళవారం 56 దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఓ స్వరూప తెలిపారు.

## నూతన గ్రామ పంచాయతీకి భూమిపూజ



నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**మక్తల్,ఆగస్టు 08 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణ మండలంలోని అతిపెద్ద గ్రామమైన గుడెబల్లూరు గ్రామంలో ప్రజల అవసరాల నిమిత్తం నూతన గ్రామ పంచాయతీ మంజూరు చేయడం జరిగిందని వాటిని నేడు భూమిపూజ చేసి ప్రారంభించారు. సంబంధిత గ్రామ పంచాయతీ భవనాన్ని త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ మహాదేవమ్మ, వారి తనయుడు ఆంజనేయులు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసి, స్థానిక మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురై పాడి ఆవు మృతి

**కల్వకుర్తి, ఆగస్టు 08 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన లాల్‌కోట చంద్రశేఖర్‌గౌడ్‌కు చెందిన పాడి ఆవు మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినది. మృతి చెందిన పాడి ఆవు విలువ సుమారు రూ.90వేల వరకు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందడంతో సదరు రైతు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.



మృతి చెందిన పాడి ఆవు

# పేద ప్రజలకు సీఎం సహాయనిధి గొప్పవరం..

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు08 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులలో ఆంజనేయులుకు చికిత్స నిమిత్తం రూ. 60 వేలు, జ్యోతి రూ.32వేలు, సుజాత రూ.27వేలు, నరసమ్మకు రూ.18వేలు,నర్సమ్మ రూ.27వేలు, సుజాతకు రూ. 9500ల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50 శాతం డబ్బుల రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులు సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయనిధి కింద నమోదు చేసుకున్న లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపిలు విజయ్, రాజారెడ్డి, జడ్పీటిసి రాజశేఖర్,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ విష్ణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, గద్వాల తిమ్మప్ప, వెంకటన్నగౌడ్, నాగన్న, కురుమన్న, తిమ్మప్ప, హనుమంతు, నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యం..

**అన్ని సర్వేలు కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయి**

**డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి**

**గండీడ్‌లో బూత్ ఎన్‌రోల్‌మెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**గండీడ్,ఆగస్టు 08 ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని డిసిసి అధ్యక్షులు, పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బూత్ ఎన్‌రోల్‌మెంట్, పార్టీ ముఖ్య కార్యకర్తలతో మండల పార్టీ అధ్యక్షుడు పి. నరసింహారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ విజయం కోసం సైనికుడిలా పని చేయాలన్నారు. ప్రతి గడపకు టిఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు పాట అవగాహన కల్పించాలన్నారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4 వేల పింఛన్ అర్హులైన వారందరికి ఇస్తామని అన్నారు. రూ. 500లకే సిలిండర్ ఇస్తామని, రెండు లక్షలు రైతులకు ఏకకాల రుణమాఫీ చేస్తామని అన్నారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలతో పాటు నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల సర్వేలో కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి టిసి బాలయ్య, సర్పంచ్‌లు జితెందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆశన్న, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వాసవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అచ్చంపేట, ఆగస్టు 08 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్, మల్లికార్జున అన్నసత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మల్లిఖార్జున అన్నసత్రం ఉపాధ్యక్షులు విసన కర్రల చంద్ర కుమార్‌లతో పాటు పలువురు ఆర్యవైశ్య బంధువులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్, మల్లికార్జున అన్నసత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల సందర్భంగా ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటి వరకు నేరవేర్చలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నేటికి ఆర్యవైశ్య సామాజిక వర్గంలో కొంత మంది ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధించుకుందామన్నారు. ఎన్నో రకాల వ్యాపారాలు చేస్తూ ఈ రోజు సమాజ ఆర్థిక స్థితిగతికి వెన్నుదన్నుగా నిలిచిన సమాజంలో రాజకీయంగా ఎంతో వెనుకబాటుకు గురైందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా తగిన సముచితస్థానం ఇవ్వాలని వారుప్రభుత్వాన్ని కోరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో సుధాకర్,మేడిశెట్టిసురేష్, జూలూరి సత్యనారాయణ, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్య ఉన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ



**కృష్ణ,ఆగస్టు 08 ప్రభాతవార్త:** క్రిష్ణ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాగిజావ,బెల్లం ప్యాకెట్లను అందించడంజరిగింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 6,7 తరగతుల విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించడం జరుగుతుంది. అందులో భాగం గా జిల్లా కలెక్టర్ విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టితో జిల్లాలోని 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక్కో విద్యార్థికి రెండు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా సద్గురు మధుసూదన్ సాయి ట్రస్టు ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారంలో భాగంగా చిక్కి(పల్లిపట్టి)లను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కృష్ణా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిజాముద్దిన్, కృష్ణా మండలంలోని ప్రధానోపాధ్యాయులు సురెందర్, సిద్ధప్ప,శ్రీనివాసులు, ఉపాధ్యాయులుఎంఆర్ అజయ్,శివరాజ్, మండల ఎంఐఎస్ నరేష్‌గౌడ్, సీఆర్పీలు అమీన్, రమేష్, ఐఈఆడి నాగేష్ పాల్గొన్నారు.

## అగ్రో రైతు సేవా కేంద్రం-2 ఫిర్యాదు

**వెల్దండ, ఆగస్టు 08 ప్రభాతవార్త:** అగ్రో రైతు సేవా కేంద్రం-2లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ బోర్డు ఏర్పాటు చేయకుండా రాష్ట్ర బోర్డు ఏర్పాటు చేయడం పట్ల బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి మండల వ్యవసాయాధికారి మంజులకు వినతి పత్రంఅందించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఎరువులు అందిస్తున్నట్లు సూచించడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువులపై సబ్సిడీ ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని బోర్డు ఏర్పాటు చేయడం సబబు కాదన్నారు. ఇటు వంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్య క్రమంలో మాజీఎంపీటీసీ జంగయ్యయాదవ్,ప్రధాన కార్యదర్శి రామస్వామి, నాయకులు అందోజు శ్రీనివాసాచారి, పెద్దయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



## గృహలక్ష్మి దరఖాస్తుకు నేడే ఆఖరు..

**భూత్పూర్,ఆగస్టు08 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అందించే గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు గురువారం ముగుస్తోంది. ఈ పథకం ద్వారా ఇల్లులేని నిరుపేద గృహిణులు ఎవరికైతే ఇంటి నిర్మాణం కోసం సొంత ఇంటిస్థలం ఉండి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న రూ. 3 లక్షల ఆర్థిక సహాయం పొందగోరే వారు ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ జిరాక్స్, ఓటర్ ఐడి, రెండు పాస్‌పోర్ట్ ఫొటో కాపీలతో కలెక్టర్ పేర అభ్యర్థిస్తూ దరఖాస్తును ఈనెల 10లోపు తమ కార్యాలయంలో అందజేయాలని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

## ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టించాలి




**నవాబ్‌పేట,ఆగస్టు08 ప్రభాతవార్త:**నవాబ్‌పేట మండలంలోని యన్మన్ గండ్ల గ్రామంలో కన్మన్ కల్వరాములు అనే పెద్దాయన ఇల్లు అకాల వర్షానికి కూలిపోయింది. ఇల్లు కూలిపోయి నేటికి 20 రోజులుగా ఏ అధికారులు పట్టించుకోవడం లేదు. త్వరగా వారికి ఇల్లు లేదా డబుల్ బెడ్ రూం ఇవ్వాలని మండల బహుజన సమాజ్ పార్టీ నవాబ్‌పేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## ఏఎంఓ దుంకుడుకు ఘన సన్మానం



**భూత్పూర్,ఆగస్టు08 ప్రభాతవార్త:**స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి ప్రైమరీ టీచర్లకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులు నిర్వహస్తున్నారు. రెండోరోజు శిక్షణతరగతులను అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధ్యాయులకు బోధనలో తీసుకోవాల్సిన మెలకువలను గురించి వివరించారు. ఈ సందర్భంగా శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సంగీత, ఎమ్మార్పీ ఇక్రమ్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మి ధరఖాస్తుల తేదీలను పొడిగించాలి




**వెల్దండ, ఆగస్టు 08 ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి ధరఖాస్తుల తేదీ గడువును పొ డిగించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మోతిలాల్‌నా యక్ ఆధ్వర్యంలో మంగళవారం డీటీ శ్రీనివాస్‌కు వినతి ప త్రంఅందించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఆగమేఘాల మీద ధరఖాస్తు తేదీని పొడిగించాలని, గడువు తేదీని పొడిగించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో తాలూకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, పుల్లయ్య, చందుతో పాటు తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో టీ ఫైబర్ రిజిస్ట్రేషన్ నమోదు...

**వెల్దండ, ఆగస్టు 08 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిజిటల్ ఇండియా ప్రొగ్రాం ద్వారా ఇంటింటికి టీఫైబర్ నెట్‌ను అందించడానికి మంగళవారం గ్రామ ప్రజల నుంచి రిజిస్ట్రేషన్ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రొగ్రామ్ ఆపరేటర్ నేతావత్ పాండు మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా ఫైబర్ నెట్ ఇవ్వడానికై రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నామని, 2 విడుతలుగా చేపడుతామని, మొదట చేసుకున్న వారికి 15 రోజుల తర్వాత వెరిఫికేషన్ ఉంటుందన్నారు. 110 మంది రిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్నారని చెప్పారు. రిజిస్ట్రేషన్ నమోదును మరో 2 రోజుల వరకు చేపడుతామన్నారు. ఆపరేటర్లు పవన్, గోపి ఉన్నారు.

## కండ్ల కలకపై విద్యార్థులకు అవగాహన




**వెల్దండ, ఆగస్టు 08 ప్రభాతవార్త:**గుండాల గ్రామంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో కండ్ల కలకలపై విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి అధ్యక్షతన డాక్టర్ స్వరూప అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప మాట్లాడుతూ కండ్ల కలక సీజనల్ వ్యాధి అని, ఈ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని, జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వెంకటస్వామి, మనోజ్‌కుమార్, జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బిజెపి, కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 08 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్దకల్ మండల కేంద్రము బిజెపి పార్టీ ఎంపిటిసి లక్ష్మన్న ఆధ్వర్యంలో ఆనంద్,సంజీవులు, దేవరాజు, జయన్న, రాజు, మల్దకల్ మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సర్పంచ్ ఆధ్వర్యంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు పాంటన్న, ఏసన్న, హనుమన్న, రంగన్న, మహేష్, దేవరాజు, ఆనంద్, నర్సింహులు, ఓబులేసు రాజు, డేవిడ్, నరేష్, బంటి,



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

చిన్న తిమ్మప్ప, రాజేష్, బుచ్చన్న,యువసేన రతనం, మహేష్,విజయ్, జయరాములు, ప్రభుదాస్, మోహన్ రాజు, ప్రభాకర్, తిమ్మప్ప, తిమోజి, సత్తన్న, కృష్ణన్న, రాజు, సురేష్, బుజ్జన్న, ప్రభుదాసు, తిరుమలేష్, మోహన్, ఆంజనేయులు, కర్రెప్ప, ఓబులేష్ మరో 50మంది మల్దకల్ మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గార్లపాడు నుండి ఎర్రన్న, నల్లన్న, కుమ్మరి గోపాల్, శ్రీనివాస్‌గౌడ్, కిష్టన్న, నరసింహచారి, ఈదన్నగౌడ్, శివగౌడ్, పూల రంగన్న, టైలర్ నర్సింహులు, తిరుమలేష్‌గౌడ్, నరసింహులు, శాంతినగర్ నర్సింహులు, రాముడు, నర్సింహులు, రామచంద్రన్న, నారాయణ, రాముడు, కుమ్మరి జయన్న, రామాంజనేయులు, కరుణాకర్‌రెడ్డి, బజారన్న, ఆంజనేయులు,చిన్న నర్సింహులు,రామన్‌గౌడ్, వీరేష్‌గౌడ్, చిన్న నరసింహులు, వీరితో పాటు కొంతమంది గులాబీ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న సర్పంచ్‌లుయాకోబు, జమ్మన్న,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రంరెడ్డి, అజయ్, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నరెందర్, మధునాయకి, గోవిందు, పరశురాముడు, ప్రభాకర్, అమృత, బద్రి, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలి

- వచ్చే నెలా మరో మెగా బాబ్ మేళా
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్
- జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 8, ప్రభాతవార్త :** వివిధ పథకాల కింద చేపట్టిన నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని , పనులను పూర్తి చేయాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలపై సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ పథకాల కింద కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, వాటన్నంటినీ వేగవంతం చేయడమే కాకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్ వరకు రోడ్ల మధ్యలో , ఇరువైపులా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు ఎండిపోతే కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. అదేవిధంగా కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ నుంచి వన్ టౌన్ వరకు పామ్ ట్రీ మొక్కలు నాటనున్నట్లు తెలిపారు.

నేడు శిల్పారామంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెల 10వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా మరో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లేలా మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అందులో భాగంగా ఈనెల 13న ట్యాంక్‌బండ్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా డ్రోన్ ప్రదర్శన నిర్వహించనున్నట్లు చెప్పారు. దళితబంధు, గొర్రెలపంపిణీకి సంబంధించి యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాల పనులను వేగంగా చేపట్టాలన్నారు. మహబూబ్ నగర్‌లో చేపట్టిన కళాభారతి పనులు నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ నరసింహ, స్థానిక అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో యాదయ్య, ఏఎస్పీరాములు, సురేశ్‌కుమార్ పాల్గొన్నానరు.



హాజరైన అధికారులు



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## పేదలకు గృహలక్ష్మి పథకం వరం

● ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి



గృహలక్ష్మి దరఖాస్తులు అందుకుంటున్న ఎంపిపి

**చిన్నచింతకుంట, ఆగస్టు 08 ప్రభాతవార్త:** ఇల్లులేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ఒకవరం లాంటిదని ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డితో కలిసి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నా వారి నుండి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న వారికి మూడు లక్షలు అందించే పథకం పేదలకు ఎంతో ఆదుకుంటుందని తెలిపారు. ఈనెల 10వరకు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. మొదటిరోజు 188 దరఖాస్తులు రావడం జరిగిందని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కోటరాము, యూత్ అధ్యక్షులు లంకాల రాఘవేందర్‌రెడ్డి, అల్లిపూర్, పల్లమర్రి సర్పంచ్‌లు రఘువర్ధన్‌గౌడ్, రవిందర్‌రెడ్డితో పాటు యాకోబ్, బోయరవి, గంగాధర్ పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



మాట్లాడుతున్న ఎంపిపి జి.మనోహరమ్మ

**కెటిదొడ్డి, ఆగస్టు08 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రైతు వేదిక, మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి జి. మనోహరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహరమ్మ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పరిశుభ్రంగా ఉండాలి, ప్రతి పల్లెలోనూ పరిశుభ్రత ఉంటే పల్లెవాసులు ఆరోగ్యంగా ఉంటారు. అందుకే గ్రామంలో మురికి కాలువల్లో నీళ్లు నిల్వ ఉండకుండా చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణ నాయుడు, ఎంపిడిఓ మహ్మద్ అజార్ మొహిద్దిన్, వివిధ శాఖల అధికారులు, మండలస్థాయి అధికారులు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గొడుగులు పంపిణీ చేసిన జడ్పీటిసి



గొడుగులు పంపిణీ చేస్తున్న జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్

**మూసాపేట, ఆగస్టు 08 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని సంతబజార్‌లో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా కూరగాయలు విక్రయిస్తున్న రైతులకు మంగళవారం 250 గొడుగులను జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మినరసింహ యాదవ్, మండల కో ఆప్షన్ ఎండి జమీర్, చంద్రశేఖర్, లక్ష్మణ్, రవిందర్‌గౌడ్, ఆంజనేయులు, దాసరి వెంకటేష్, మండల బిఆరెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు సత్కారం



**ఉట్కూర్, ఆగస్టు 08 ప్రభాతవార్త:** మక్తల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ బి. అంబదాస్‌రావు అధ్యక్షతన అంతర్జాతీయ చేనేత వస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉట్కూర్ మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో చేనేత కార్మికులను లయన్ యాలాల వీరేశం, డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ సహకారంతో సన్మానించారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ నేతన్నల తయారు చేస్తున్న వస్త్రాలను మనమంతా ఆదరించాలని, చేనేత కార్మికులను ప్రోత్సహించే విధంగా నేతన్నలు తయారు చేస్తున్న వస్త్రాలను ప్రచారం కల్పించే అంశంలో లయన్స్ క్లబ్ ద్వారా వారికి గుర్తింపు కొరకు పాటుపడే విధంగాసహాయం అందిస్తామనిఅన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు లయన్ రాజుల ఆశిరెడ్డి (మాజీ అధ్యక్షులు), లయన్ టి.నాగరాజు (రీజియన్ సెక్రెటరీ), లయన్ డివిచారి (డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్), లయన్ అంజన్‌ప్రసాద్ (కోశాధికారి), లయన్ అంజిరెడ్డి, లయన్ శరణప్ప, లయన్ రవిగౌడ్ అదేవిధంగా సన్మాన గ్రహీతలు రామన్న, లింగాధర్, ఆనంద్, లలిత, సుగుణమ్మ, లక్ష్మి, గీత, నారాయణ, సునంద, సుగుణమ్మ సన్మానించారు.

## జ మొక్కజొన్న పంటలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**లింగాల, ఆగస్టు 08 ప్రభాతవార్త :** మొక్కజొన్న పూతదశలో ఉన్న పంటలకు యూరియా పొటాష్ చల్లుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ శివారులో మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగర్జానరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 9500 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని తెలిపారు. రైతులు ఎండిపోతున్న మొక్కజొన్న పంటకు రెండు శాతం యూరియా స్ప్రే చేసుకుంటే కొంతవరకు పంట చేను ఎండిపోకుండా ఉంటుందని అన్నారు. పూతదశలో ఉన్న పంటకు మాత్రం తప్పకుండా ఆరుతడి ఇవ్వాలని సూచించారు.

## సీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లెసెన్స్

- జడ్చర్ల నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు8, ప్రభాతవార్త:** డ్రైవింగ్ లెసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, 18ఏండ్లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలనే సదుద్దేశంతోమ సీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లెసెన్సు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏండ్లు నిండి అనివార్య, ఆర్థిక కారణాలతో లైసెన్సు పొందనివారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 10నుంచి 16 తారీఖు వరకు జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తులు ఫారాలు అందుబాటులో ఉంటాయని, దరఖాస్తుకు ఆధార్ కార్డు, పదో తరగతి మెమో, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు జత చేయాలని సూచించారు. కులమత, వర్గ ప్రాంత, పార్టీలతో సంబంధం లేకుండా జడ్చర్ల నియోజకవర్గ యువకులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు 9985443229, 9966076623, 9701310809, 9640496967 సంప్రదించాలని సూచించారు.

# ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు చేరాలి

### విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి : నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన ఉపాధ్యాయులు

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 08 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరై విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం రివ్యూ విత్ డిఆర్‌పి ఎస్ 45 రోజుల ప్రోగ్రామ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులకు 45 రోజుల మెరుగైన శిక్షణ ఇవ్వడంతో ఆయా సబ్జెక్టులలో బోధించడానికి వీలు కలుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కావాలన్నారు. చాలాచోట్ల మూకుమ్మడిగా పాఠశాలలో నడుస్తున్నాయని డీఈఓ, ఎంఈఓ పాఠశాలలను పర్యవేక్షించి బలోపేతం చేయాలన్నారు. అనుమతి లేనిదే సెలవుపై వెళ్లరాదని హెచ్చరించారు. భాషా పండితులు క్లాసులు తీసుకోవడం లేదని ఇలాగైతే విద్యార్థులకుఎలాఅర్థమవుతుందని అన్నారు. మండల పరిధిలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని శిక్షణ తీసుకోవాలని 45 రోజుల శిక్షణ ప్రతి విద్యార్థికి చేరాలన్నారు. 50 శాతంలోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలో దామరగిద్ద, మాగనూరు మరికల్, కొండాపూర్, మద్దూర్ ఉన్నాయని పెద్దజట్రం 100శాతం ఫలితాలు సాధించాయన్నారు. సమావేశంలో ఎస్ఓస్ డిఆర్‌పిఎస్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన



**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 08 ప్రభాతవార్త :** సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఉండాలని ఎఎస్సై ఆంజనేయులు తెలిపారు. మంగళవారం సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, హెల్మెట్ సీట్ బెల్టు విధిగా ధరించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఆధునిక సాంకేతికత పెరుగుదలతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తతతోనే సైబర్ నేరాలను నివారించవచ్చని ఒకవేళ సైబర్ నేరగానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్సైఎల్లయ్య, పిసి వెంకట్‌రాములు, హెచ్‌జి శ్రీనివాసులు, వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు స్వీకరించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు08 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపిడిఓలను, తహసిల్దార్‌లను, కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశం హాలులో వివిధ సంక్షేమ పథకాల గురించి మాట్లా డుతూ సొంత ఇంటిస్థలం, ఆహారభద్రత కార్డు, ఆధార్‌కార్డు ఉన్నవారు గృహలక్ష్మి పథకానికి అర్హులని , ఆర్‌సిసి ఇల్లు ఉన్నవారు, 59వ జీఓ కింద కవర్ అయినవారు ఈ పథకానికి అనర్హులుగా ఉంటారని అన్నారు. దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్, ఎంపిడిఓ, జిల్లా కలెక్టర్ కార్యాలాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపిడిఓలు, ఫీల్డ్ వెరిఫికేషన్‌లో దరఖాస్తుదారుని ఆధార్‌కార్డు, స్థల వివరాలు రేషన్‌కార్డు, ఫోన్ నంబర్ పూర్తి వివరాలు సేకరించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు గ్రామంలో లేదా మున్సిపల్ పరిధిలోనే ఉన్నారా లేదా తదితర వివరాలు సేకరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ, స్పెషల్ డిప్యూటికలెక్టర్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిటిలు, ఆర్ఐలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూరాల కుడికాలువకు నీళ్లు వదలాలని రైతుల ఆందోళన



పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వాదం జరుగుతున్న దృశ్యం

**ధరూర్, ఆగస్టు08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువ నీళ్లు వదలాలని రేవులపల్లి, భీంపురం, ఇతర గ్రామాల రైతులు రాస్తారోకో చేశారు. ప్రాజెక్టులో నీళ్లు నిండుగా ఉన్నకుడి కాల్వకు సాగునీరు వదలడం లేదు. వర్షాలు లేక రైతులు అయోమయ స్థితిలో ఉన్నారు. దానికి తోడు కుడి కాలువ ద్వారా నీళ్లు వదలకుండా జూరాల అదికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కాలువ ద్వారా వేల ఎకరాలలో పంట సాగు చేస్తున్నారు నారుమడులు ఇప్పటికే ముదిరిపోయి ఉన్నాయి అన్నారు. కొందరు రైతులు బ్రిడ్జి కోసమని సాగునీళ్లు వదలడం లేదని ఎండాకాలంలో అయిపోవాల్సిన బ్రిడ్జి పనులు ఇప్పటికి కొన సాగుతున్నాయని దీనివల్ల వందల మంది రైతులు నష్టపోతున్నారు. కాబట్టి మాకు నీళ్లు వదిలి న్యాయం చేయాలని అధికారులను ప్రజా ప్రతినిధులను కోరారు. జూరాల ప్రాజెక్టుపై ప్రయాణించే వాహనాలు అటు, ఇటు వెళ్ల కుండా అడ్డుకున్నారు. ప్రాజెక్టుపై ట్రాఫిక్‌కు సంబంధించిన విషయం తెలుసుకున్న ధరూర్ పోలీసులు ప్రాజెక్టు దగ్గరికి చేరుకుని రైతులను అక్కడి నుండి వెళ్లిపోవాలని అనగా పోలీసులకు రైతులకు మధ్య స్వల్పవాగ్వాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న జూరాల ఏఈ అక్కడికి చేరుకుని పై అధికారులతో మాట్లాడి కాల్వకు నీళ్లు విడుదల చేసే విధంగా చేస్తామని వెల్లడించారు.

## మృతి చెందిన జహీరుద్దిన్ అలీఖాన్‌కు ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

**మక్తల్, ఆగస్టు 08 ప్రభాతవార్త :** సియాసత్ ఉర్దూ దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దిన్ అలీఖాన్ మృతి పట్ల మక్తల్ ప్రెస్‌క్లబ్ జనరల్ సెక్రెటరీ వల్లంపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఆయన మరణం ఉర్దూ పత్రిక ప్రపంచానికి తీరని లోటని పత్రికా సంపాదకుడుగా తెలంగాణ ఉద్యమంలో అలీఖాన్ పోషించిన పాత్ర గొప్పదని మక్తల్ ప్రెస్‌క్లబ్ జనరల్ సెక్రెటరీ వల్లంపల్లి శివశంకర్ అన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వాకిటి అశోక్, సురేష్‌గౌడ్, దినేష్, చిన్నషఫి రవి, అంబరీష్, రాఘవేందర్, ఆశిష్, ఆంజనేయులు, సయ్యద్, రాము, మహేష్‌గౌడ్, కృష్ణమూర్తి, బోయ నర్సింహులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటా..!

### కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



నాగిశెట్టి వృద్ధ దంపతులకు ఇంటి నిర్మాణం కోసం సిమెంట్ బస్తాలు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 08 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చిన అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి మండలం రఘుపతిపేట, తుర్కలపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించారు. రఘుపతిపేట గ్రామంలో మృతి చెందిన కుటుంబాలు వడ్డేమోని ఈశ్వరయ్య, హుస్సేన్, బుశయ్య, వడ్ల కృష్ణయ్య, మొక్తాల రామస్వామి, రోడ్డు ప్రమాదంలో గాయపడిన చంద్రయ్య, కృష్ణయ్య, శ్రీను, చాకలి సుధాకర్‌లు అనారోగ్యంతో బాధపడుతున్న చాకలి లాలు, సుధాకర్, సాయిలు, వెంకటస్వామి, బాలయ్య, పూజిత, శంకరయ్య, షాజహన్, గోవిందుతో పాటు 25 మంది చొప్పున ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని నాగిశెట్టి వృద్ధ దంపతులకు ఇంటి నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో 20 సిమెంట్ బస్తాలు ఇప్పించారు. గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రఘుపతిపేట గ్రామ సర్పంచ్ రేణుకబాలస్వామి, తుర్కలపల్లి మాజీ సర్పంచ్‌లు వీరపాకుల బాలయ్య, బాలమ్మ, ఉప సర్పంచ్ నాగరాజు, నాయకులు విజయేందర్‌రెడ్డి, అనిల్‌గౌడ్, అన్వర్ పాషా, బాలు, రవి, భీమయ్య తదితరులు ఉన్నారు.

## దోరెపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు



న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

**మద్దూరు, ఆగస్టు 08 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం దోరెపల్లి గ్రామంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నారాయణపేట కోర్టు ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కృష్ణ న్యాయ సేవాసంస్థలో ప్రజలకు వారి హక్కుల గురించి న్యాయ సంస్థల ద్వారా పరిష్కారాన్ని పొందడంపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే న్యాయాన్ని పొందడంలో న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన న్యాయ సహాయం, న్యాయవాది, తీర్పు, అమలు వంటివి న్యాయసేవా సంస్థ చట్టాలపై అవగాహన, బాల్య వివాహాలు, విత్తనాలు, మందులు, భూమిసాగు చేసే విధానం, రైతు చట్టాలు డయల్ 100 ఎమర్జెన్సీ, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఉప సర్పంచ్ రాములమ్మ, ఎంపిటిసి ఈశ్వరమ్మ, ఎఎన్ఎం సంతోష, కానిస్టేబుల్ శ్యామ్ మల్లేష్‌గౌడ్, ఆశ వర్కర్లు కల్పన, కనకమ్మ, అంగన్‌వాడి టీచర్లు పద్మ, భూమిక, హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ నాగమ్మ, వాలంటీర్ అనంతప్ప, సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోడీ పథకాలపై ఇంటింటి ప్రచారం



మోడీ పథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 08 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్రమోడీ పాలనతో దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందిందని, 9 సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల పాలిట ప్రధాని మోడీ దేవుడుగా నిలిచారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ నాగేష్ అన్నారు. తాడూర్ మండలం భలాన్‌పల్లి గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ నాగేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉచితంగా రేషన్ బియ్యం, సంవత్సరానికి 3 విడతలుగా రూ.2వేల చొప్పున రూ.6వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి స్వచ్ఛ భారత్‌క్రింద బాత్‌రూంలు మంజూరయ్యాయని, కేసీఆర్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందు పర్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ మరోసారి ఎన్నికలకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నాయకులు మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు బాలస్వామి, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, చిన్న రాయుడు, ఇంద్రసేనరెడ్డి, ఐతోల్ శ్రీను తదితరులు ఉన్నారు.

## సాగునీరు వదిలి రైతులను ఆదుకోవాలి

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 08 ప్రభాతవార్త :** సాగునీరు జూరాల కుడికాల్వ నుండి నీళ్లు వదలాలని గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సంపత్‌కుమార్ మాట్లాడుతూ జూరాల ప్రధాన జలాశయం నుండి సాగు, త్రాగునీరు ఎడమ, కుడి కాల్వలకు విడుదల చేయాల్సి ఉండగా ఎడమ కాల్వకు నీటిని వదిలి కుడి కాల్వకు నీళ్లు వదలక పోవడంతో అధికారుల, పాలకుల వైఫల్యం వల్లే నేడు ఈ దుస్థితి నెలకొందన్నారు. నీటిని వదిలి ఆయా గ్రామాల రైతులను ఆదుకోవాలని సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**
**O.P.NO. 251 OF 2022**

BETWEEN:
**GUNTUKULA ANITHA And others ...PETITIONERS**
AND
**SNEHA FARMS PRIVATE LIMITED And others ...RESPONDENTS**

To
**R-1 SNEHA FARMS PRIVATE LIMITED,** Rep by D.Chandra Shekar Reddy, R/o Sy.No.480, P.No.32 & 33, Industrial Estate, Jadcherla, Mahaboobnagar District.

**NOTICE**

The Petitioners herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1989 and Rule 475/1B of A.P.M.V. Rules, 1989, R/w Sec.140 (c) of A.P.M.V.Act, 1989 for the death of Guntuka Sanjeeva Reddy in the Motor Vehicle accident against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Petition and the matter is posted to 24.08.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
**Sd/- G. RATHNAM REDDY**
**Advocate**
# 11-6-227, Pochamma Bagh, Beside GHMC Office, Saroornagar, Ranga Reddy District
**Cell No.9912658614**

